క్యూబా విప్లవోద్యమంలో కొంగ్రొత్త పరిణామాలు

ముఖ్యమైన మూడు రాజకీయ పార్టీలూ ఏకమై 'ఏకీకృత విప్లవసంస్థ' ఏర్పర్చడానికి సన్నాహం

విప్లవనాయకుడు బ్లాస్‌రోకాతో ఐ. పి. ఏ. ప్రత్యేకవిలేకరి ఇంటర్వ్యూ

"అమెరికన్ సామ్రాజ్యవాదులు తమకి 90 మైళ్ళలో వున్న క్యూబాలో కమ్యూనిజాన్ని ఆపలేకపోయారుగాని, ఎంతో దూరంగా వున్న లావోస్, వియత్నాం, కొరియాల్లో కమ్యూనిజాన్ని ఆపుతామంటూ మొనగాళ్లవలె బయలుదేరారు ఇది చారిత్రక ప్రాముఖ్యంగల గుణపాఠం" అని వ్యాఖ్యానించారు క్యూబా విప్లవ సంస్థల ప్రముఖ జాతీయ నాయకుడు బ్లాస్‌రోకా.

ఓంప్రకాశ్ లాల్
ఐ. పి. ఏ. ప్రత్యేక విలేకరి

ఆఫీసుగదిలో లెనిన్ బొమ్మ కిందకూర్చుని దుబాసీద్వారా బ్లాస్ రోకా నా ప్రశ్నలకి జవాబుచెప్పాడు. ఆ ఇంటర్వ్యూలో ఒకోకప్పుడు గంభీరంగానూ, ఒకోకప్పుడు కడుపు చెక్కలయ్యేటట్టు నవ్వుతూనూ బ్లాస్ రోకా చాలా హుషారుగా వున్నాడు.

1962 జూలై 24 కు ఆయనకి 64వ సంవత్సరం పూర్తయింది. జన్మస్థానం: ఓరియంట్ రాష్ట్రంలోని మాంజా మిల్లో. నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చిన్నతనంనుంచీ బ్రతుకు తెరువుకోసం ఎన్నో కష్టాలు పడ్డాడు. 1919 నుంచి 80 వరకూ న్యూస్ పేపర్లమ్మకుని కుర్రవాడుగానూ, వడ్రంగిగానూ, ఎలిమెంటరీస్కూలు టీచరుగానూ, కప్పులు కుట్టేవాడుగానూ, చెప్పుల ఫ్యాక్టరీ కార్మికుడుగానూ పనిచేశాడు. 1929 లో కార్మిక సంఘాల్లో చురుగ్గా పనిచేసే కార్యకర్త అయ్యాడు 1930 లో చెప్పుకుట్టే వాళ్ల సంఘానికి కార్యదర్శిగా ఉన్నాడు. క్యూబా కమ్యూనిస్టు పార్టీ 1924 లో ఏర్పడింది. రోకా 1929 లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు.

మార్క్సు - లెనిన్‌ల బోధనలతో ఉత్తేజితుడైన రోకా కమ్యూనిజం కోసం బృహత్తర బాధ్యతలను కూడా తన భుజస్కంధాలపై వేసుకోవడం మొదలు పెట్టాడు. ఆ తరువాత రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగానూ, హవానా కమిటీ కార్యదర్శిగానూ ఎన్నికయ్యాడు. 1938 లో కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. 1944 లో పార్టీకి పాపులర్ సోషలిస్టు పార్టీ అని పేరు పెట్టారు. అప్పుడు బ్లాస్ రోకా ప్రధాన కార్యదర్శి అయ్యాడు. దేశభక్తి పూరితమైన విప్లవకార్యకలాపాలు నిర్వర్తిస్తున్నాడన్న క్రోధంతో అభివృద్ధి నిరోధకులు రోకాను జైల్లో పెట్టారు. మాస్కోలో 22 వ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగే టప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ రోకాను కలుసుకున్నాడు. ఈయన అనేక సిద్ధాంత గ్రంథాలూ, ఇతర గ్రంథాలూ రచించాడు. "క్యూబాలో సోషలిజం పునాదులు" అనేగ్రంథం వాటిలో ఒకటి. ఇప్పుడీయన క్యూబాలోని ప్రముఖ దినపత్రిక 'హాయ్'కి ప్రధాన సంపాదకుడు. ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ అనేది "ఏకీకృత విప్లవసంస్థ"లో కలిసివుంది. క్యూబా ప్రజల ప్రియతమ విప్లవ నాయకుడు ఫెడెల్ కాస్ట్రో ఈ సంస్థకు ప్రథమ కార్యదర్శి. దానికి 24మంది సభ్యులతో జాతీయ కార్యవర్గం, ఆరుగురితో కార్యదర్శివర్గమూ ఉన్నాయి. ఈ రెండింటిలోనూ బ్లాస్ రోకా సభ్యుడు.

ఈ ఏకీకృత విప్లవ సంస్థ స్వభావాన్ని, పాత్రనూ, ఈ సంస్థలో క్యూబా కమ్యూనిస్టుపార్టీ విలీన మవటానికిగల పరిస్థితులనూ తెలుసుకుందామన్న ముఖ్యోద్దేశంతోనే నేను బ్లాస్ రోకాను ఇంటర్వ్యూ చేశాను.

క్యూబన్ విప్లవానికి వెనక ఉన్న చారిత్రక విషయాలు

ఆయన క్యూబన్ విప్లవానికి వెనక ఉన్న చారిత్రక విషయాలను, విప్లవానికి పూర్వం వివిధ రాజకీయ వర్గాల పాత్రను క్లుప్తంగా చెబుతూ యిలా అన్నారు:

"మితవాద అభివృద్ధి నిరోధక పక్షాల దగ్గరనుంచి అతివాద పక్షాల వరకూ అక్కడ పార్టీలున్నాయి. బూర్జువావర్గానికి చెందిన పార్టీల్లోనూ, వ్యక్తుల్లోనూ కొంతమంది సంకోచంగా మొదట విప్లవాన్ని బలపరచారు. బాటిస్టా నియంతృత్వాన్ని కూలద్రోసి 1959 జనవరి ఒకటవ తేదీనాడు ఏర్పర్చిన ప్రభుత్వంలో కొంతమంది వ్యక్తులు చేర్చుకోబడ్డారు. ప్రజాబలం కోల్పోయినా 1959 చివరిదాకా క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ వంటి సంస్థలు మీటింగులు పెడుతూనే వున్నాయి. విప్లవ ప్రభుత్వం తలపెట్టిన ప్రజారంజక పథకాలకు వారు వైముఖ్యం వెల్లడించి, తమ నిజరంగును తామే బయటపెట్టుకున్నారు.

"క్రమక్రమంగా విప్లవపథంలో అనేక ప్రజోపయోగకర చట్టాలు వస్తుండే సరికి ఇటువంటి బాపతు జనం మియామీకి, అమెరికాలోని ఇతర చోట్లకూ బిచాణా ఎత్తిపోయారు.

"విప్లవ కార్యక్రమాలు ఉద్ధృతమవుతున్న కొద్దీ విప్లవ భావాలు ఉడిగిపోయినవారంతా బయటపడుతూ వుంటారు. క్యూబా బూర్జువా వర్గం కూడా అలాగే బయటపడింది...."

"విప్లవం అభివృద్ధి చెందుతున్న కొద్దీ జాతీయబూర్జువాశక్తి సామ్రాజ్యవాదులతోనూ, భూస్వామ్య వర్గాలతోనూగల బహుముఖ ఆర్థిక సంబంధాలు బయట పడ్డాయి. జాతీయ పారిశ్రామిక సంస్థలు అమెరికన్ ట్రస్టులతోనూ, గుత్తవ్యాపారుల ప్రయోజనాలలోనూ చెలిమికట్టి ప్రజల్ని దోపిడీ చేయడానికి కాంట్రాక్టులు కుదుర్చుకున్నాయి"

"వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని ప్రవేశ పెట్టేటప్పుడు పెద్దభూస్వామ్య (జమీందారీ - జాగీర్దారీ) వర్గాల్లో, సారవంతమైన భూమినంతా కంతు ఆకట్టుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదులే కాకుండా - చుట్టల ఫ్యాక్టరీల యజమానులు, జవుళిమిల్లుల యజమానులు, బూర్జువా "జాతీయ" ప్రతినిధులూ పెక్కుమంది ఉన్నట్టు వెల్లడయింది.

"వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని అమలుపరచిన వెనువెంటనే వీరంతా విప్లవాన్ని ఎదిరించడం మొదలుపెట్టారు. ఈ దుష్ట యత్నానికి క్యూబన్ ప్రజల సహాయ సహకారాలు లభ్యం కాకపోయేసరికి వీరంతా అమెరికన్ సైన్యాల శరణుజొచ్చారు. 1961 ఏప్రిల్‌లో కిరాయి సైన్యాలను వెనకాల వేసుకొని అమెరికన్ సామ్రాజ్యవాదం అరాచకశక్తులను వదిలి విఫలమయింది. వాళ్లే మళ్ళీమళ్ళీ అటువంటి దానికోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

క్యూబన్ బూర్జువాజీమీద రోకా వ్యాసం ఒకటి నేను చదివానని, దాంట్లో ఇలావుందిగదా అని అడిగాను.

"విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ కంపెనీల, బ్యాంకుల జాతీయకరణను, ముఖ్యంగా సామ్రాజ్యవాదుల చేతుల్లోవున్న మూడు శుద్ధికర్మాగారాల జాతీయకరణను బూర్జువావర్గం సహించి ఊరుకోగలదు. ఎందుకంటే చౌకగా విద్యుచ్ఛక్తి, ఇంధనాలు, రవాణా సౌకర్యాలూ లభ్యం కావటమంటే వారికింకా పెద్ద లాభాలు చేకూరడమన్న మాటే. అయితే పంచదార ఫ్యాక్టరీల జాతీయకరణ, సామ్రాజ్యవాదులకు చెందిన యితర పారిశ్రామిక, వాణిజ్య సంస్థల జాతీయకరణ సంగతి వచ్చేసరికి కథ అడ్డంతిరిగింది. బూర్జువా వర్గానికి గుండెదడ పుట్టింది. వెంటనే అది విప్లవానికి వ్యతిరేకమై ఆర్థిక రంగంలో విచ్ఛిన్నకర చర్యలకు పూనుకొన్నది; తమ వద్దవున్న వస్తువులను, ముడిపదార్థాలను అమ్మివేసి త్వరత్వరగా వాటిని డబ్బులోకి మార్చుకొన్నది. అందువల్ల వీరిపై తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరమేర్పడింది సామ్రాజ్యవాదుల చేతుల్లో వున్న పరిశ్రమల జాతీయకరణనుండి జాతీయ పెట్టుబడిదారుల పరిశ్రమలను సామ్రాజ్యవాదుల చేతుల్లో లేని పరిశ్రమలను జాతీయంచేసే దశకు మేము వెళ్ళవలసి వచ్చింది."

(రోకా వ్యాసంనుండి)

అమెరికన్ సామ్రాజ్యవాదంఒకటో నంబరు శత్రువైనప్పటికీ, విప్లవ వ్యతిరేకశక్తి అదొక్కటే కాదు అని రోకా వివరించారు. జమీందారీ - జాగీర్దారీ భూస్వామ్యవర్గాలు, పెద్ద దిగుమతి వ్యాపారులూ, సామ్రాజ్యవాదంతో సంబంధాలున్న ఎగుమతి వ్యాపార శిఖామణులూ, భూస్వామ్యవాదమూ, దీనిసాయంతో నియంతృత్వం కింద రూపొందిన నిరంకుశ గుత్తపెట్టుబడిదార్లూ — వీరంతా క్యూబన్ విప్లవానికి పరమ శత్రువులు. వీరితో



క్యూబా విప్లవనాయకుడు కాస్ట్రో

బాటు, అనేక సందర్భాల్లో, వివిధ మోతాదుల్లో నగరాల్లోని పెద్ద భూస్వాములూ, కొన్ని రకాల చిల్లర వ్యాపారులూ, టోకు వ్యాపారులూ, వడ్డీ వ్యాపారులూ తదితర దోపిడీ దార్లూ వీరు— హెచ్చు సంఖ్యలో లేకపోయినా ప్రత్యేకించి హానికరమైనవారు.

1961 ఏప్రిల్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహించి నిర్వహించిన తిరుగుబాటునాటికే ఈ సాంఘిక శక్తులూ, రాజకీయవర్గాలూ పూర్తిగా అప్రతిష్ఠపాలై క్యూబా రాజకీయ జీవితంలో స్థానం కోల్పోయాయి. (ఫైడెల్ కాస్ట్రో) అతి స్పష్టంగా క్యూబా సోషలిస్టు దేశమని ప్రథమ పర్యాయం ప్రకటించారు.

విప్లవానికి ప్రజల అండదండలు

అటు తర్వాత కమ్యూనిస్టుపార్టీతో సహా అక్కడున్న వివిధ విప్లవ శక్తుల్ని గురించి రోకా ప్రస్తావిస్తూ ఇలా అన్నారు. "శ్రామికవర్గం, రైతాంగం, పట్టణ పెటీబూర్జువా - మొత్తం మీద క్యూబన్ ప్రజానీకం, పేదప్రజలూ క్యూబన్ విప్లవానికి ప్రధానమైన సాంఘిక శక్తులు.

"సామ్రాజ్యవాదులతోనూ, విప్లవప్రతీఘాతకులతోనూ చేరి విద్రోహులైనవా, దేశాంతరంపోయినవారు మినహా మిగతా క్యూబన్ ప్రజానీకంలో పదింట 9 వంతుల మంది క్యూబన్ విప్లవం తమదనుకొని పట్టుదలతోనూ, దీక్షతోనూ సహాయం చేస్తున్నారు. క్యూబన్ విప్లవంలో భాగమైన యీ వర్గ శక్తులే దేశంలోపల దాన్ని బలపరుస్తూ సంరక్షిస్తూ, ముందుకు తీసుకుపోతున్నాయి. ఈ శక్తులు దేశంలోని విప్లవ ప్రతీఘాత శక్తులకన్నా పెద్దవి, బలీయమైనవీకూడా. సంఘటిత విప్లవ ధోరణులకు ప్రాతినిధ్యం వహించే మూడు రాజకీయ సంస్థలున్నాయి.

1. ఫైడెల్ కాస్ట్రో నాయకత్వాన బ్రిటిష్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం నడిపిన జూలై 26 ఉద్యమం. విప్లవ ప్రభుత్వంలో వీరిప్పుడు ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నారు.

2. క్యూబా పాపులర్ సోషలిస్టు పార్టీ (ఇదే కమ్యూనిస్టు పార్టీ.) మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని విప్లవంకోసం వీరు చేసిన పోరాటాలు, త్యాగాలు అమూల్యమైనవి.

3 క్యూబాలోని జాతీయ శక్తియుత విద్యార్థి ఉద్యమానికి ప్రాతినిధ్యం వహించే మార్చి 13 విప్లవ నిర్వాహక సంస్థ.

విప్లవ సంస్థలమధ్య ఐక్యత

"ప్రస్తుతం ఈ మూడూ ఏకమవుతున్నాయి. ఐక్య విప్లవ సంస్థా నిర్మాణంవల్ల ఆశయం-ఆచరణ - సిద్ధాంతాల విషయంలో ఐక్యతకు ప్రాధాన్యమివ్వబడుతోంది. ఇకముందు కమ్యూనిస్టు పార్టీ స్వయంగా నిర్వహించవలసిన పాత్ర ఏమీ లేదు విప్లవశక్తులన్నీ సంపూర్ణంగా సమ్మేళనమవడానికి కావలసిన సముచిత వాతావరణం సృష్టించడం కోసం కమ్యూనిస్టుపార్టీ రద్దుచేయబడింది. విడివిడిగావున్న మూడు విప్లవ శక్తులూ మార్క్సిజం - లెనినిజాన్ని మూలసిద్ధాంతంగా అంగీకరించటంవల్ల ఈ ఐక్యత సుసాధ్యమయింది. మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలనాధారం చేసుకుని ఒకే పార్టీగా సంయుక్త మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని నిర్మించడానికి కావలసిన ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

"విప్లవ విజయంకోసం ఐక్యమైవున్న యీ మూడుశక్తులూ సంపూర్ణంగా విలీనమయ్యే పరిస్థితులు త్వరితం చేయడానికి పరివర్తనా చర్యయే యీ ఏకీకృత విప్లవ సంస్థ "సోషలిస్టు విప్లవ ఐక్యపక్షం" నిర్మాణాన్ని ప్రకటించే ఈ కొత్తపార్టీ ప్రథమ మహాసభ త్వరలోనే - బహుశా వచ్చేసంవత్సరం జరుగుతుంది.

"క్యూబన్ ప్రజల మన్ననలను మరకొన్న ప్రియతమ నాయకుడు ఫైడెల్ కాస్ట్రో నాయకత్వాన సోషలిజాన్ని నిర్మించేదానికోసం కలిసి పనిచేయడానికి మేమంతా ఒప్పుకున్నాం."

శ్రామికవర్గ అగ్రగామిగా కమ్యూనిస్టుపార్టీ, ఒక్కటే సోషలిస్టు విప్లవాన్ని నడపగలదని మా అవగాహనం."

"మరి క్యూబన్ ఉదాహరణ అంటే ఏమైనా కొత్తవిప్లవంధానా అంటారా?" అని ఈ దశలోనా మిత్రుడు లజపతి రాయి ప్రశ్నించాడు.

రోకా చిరునవ్వునవ్వి ఇలా జవాబిచ్చారు:

"ప్రజారంజక విప్లవాలన్నీ తమ సొంత లక్షణాలూ, విశిష్టతలూ కలిగివున్నాయి, రష్యా హెచ్చు పారిశ్రామికవంతమైన దేశం కాకపోవడంవల్ల, రష్యన్ విప్లవాన్ని లెనిన్ జయప్రదంగా నిర్వహించేసరికల్లా సాంప్రదాయక మార్క్సిస్టులందరూ చకితులయ్యారు. కాని వాస్తవిక పరిస్థితుల్ని సరిగా అధ్యయనం చేసిన లెనిన్ పార్టీకి మాత్రం స్పష్టమైన అవగాహన వుంది. లెనిన్‌గ్రాడ్, మాస్కోలాంటి నగరాలలో ప్రారంభించి, అక్కడ నుంచి పల్లె ప్రాంతాలకు కదిలారు. చైనా విప్లవం సంగతి తీసుకొండి వారు పట్నాల ప్రాంతంలో ప్రారంభించి నగరాల్లోకి యాత్రనడిపి విప్లవశాస్త్రానికి ఇంకొక ఉపన్న తీసుకొన్నారు. అలాగే క్యూబాకు కూడా తన సొంత విశిష్టత ఉంది ఇదంతా ఆయా ప్రత్యేక సమయాల్లో పరిస్థితులమీద ఆధారపడి వుంటుంది.

"జూలై 26 ఉద్యమ నాయకత్వం ఆదిలో కమ్యూనిస్టు కాని మాట నిజం కాని విప్లవపరిణామంలోనే మార్క్సిస్టు - లెనినిస్టు స్వరూపం ఏర్పడింది అంటే దానిఅర్థం మార్క్సిజం మంచే తెలియదని కాదుసుమా! 1961 ఏప్రిల్‌లో క్యూబన్ విప్లవం సోషలిస్టు విప్లవమని ప్రధాని ఫైడెల్ కాస్ట్రో ప్రకటించారు. ఇప్పుడు మార్క్సిజం - లెనినిజాలపట్లగల ప్రగాఢ విశ్వాసాన్ని ఆయన అన్ని ఉపన్యాసాల్లోనూ అతి స్పష్టంగా వివరిస్తున్నారు."

పంతుళ్ళు లేకుండా పాఠశాలలు

హైదరాబాదు, సెప్టెంబరు 8

"మన గ్రామసీమల్లోని కొన్ని పాఠశాలలు చాలాకాలం పంతుళ్ళు లేకుండానే నడుస్తూ వుంటాయి. స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు ఇన్‌స్పెక్షనుకోసం వచ్చాడని తెలిసినప్పుడు మాత్రం తకిమని పంతుళ్ళు ప్రత్యక్షమౌతుంటారు" అని ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్ యన్ గుప్త నిన్న యిక్కడ 'శిశువిహార్'లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో ఉవాచ

చూశారా! మన ఆంధ్రప్రభుత్వ ఘనత!! పుస్తకాలు లేకుండా కాసులూ, డాక్టర్లు లేకుండా ఆస్పత్రులూ నడుస్తున్నాయని యిదివరకు విన్నాం. ఇప్పుడు పంతుళ్ళు లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయని వింటున్నాం.

మున్ముందు ఇంకేమి వింటామో!! జై ఆంధ్ర!!!

విశాలాంధ్ర

వ్యంగ్యరచన:

'ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం'

అద్భుతమైన పాండిత్య ప్రకర్షతో నానాభాషలనూ కలగూరగంపగా చేసి, సుదీర్ఘోపన్యాసములిచ్చి పండిత పామరులను సంతోష సాగరంబున నోలలాడించి, సెహబాస్ అనిపించుకొనగల రాజకీయ దురంధరుడు శ్రీశ్రీశ్రీ జంబుకేశ్వరంగారు "ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం" అనే అంశంపై చెవిటిపాడుగ్రామంలో ప్రసంగిస్తారని తెలిసి, హుటాహుటిని ఆ గ్రామంబు కరిగితి.

శ్రీ జంబుకేశ్వరంగారి ప్రతిభ తెలియనివారుగాని, ఆయనను గురించి విననివారుగాని ఆ ప్రాంతంలో అట్టేమంది లేరంటే ఆశ్చర్య పడవలసిన పనిలేదు. నేను ఆ గ్రామం చేరుకునేసరికే, ఆ గ్రామమంతా పండుగచేసుకుంటున్నదా! అన్నట్లు ఉంది. వీధులన్నీ పాదరక్షల తోరణాలతోనూ, కపాలాలపై వ్రాసి వేలాడగట్టిన "స్వాగతం" బోర్డులతోనూ కళకళలాడుతున్నాయి. ఎవరో గిట్టనివాళ్ళు కట్టిన పచ్చతోరణాలు చెదురుమదురుగా కనపడకపోవటంలేదు.

జనసందోహంతో వీధులన్నీ కిటకిటలాడుతున్నాయ్ నలుగురు చేరిన చోటల్లా జంబుకేశ్వరంగారి గురించిన చర్చలే.

సభాప్రాంగణ మంతా కేకలతో, అరుపులతో పెద్ద జాతరలా ఉంది. వేదికను చూటముచ్చటగా అలంకరించారు. "ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి," "జంబుకేశ్వరం

శ్రీశ్రీశ్రీ జంబుకేశ్వరంగారి ప్రసంగం

జిందాబాద్"అనివ్రాసిన అట్టముక్కలు పందిరినిండా వ్రేలాడుతున్నాయి.

శ్రీ కనేశ్వరరావుగారు (గ్రామ నాయకుడు) సభికులను సర్దటంలో సతమత మౌతున్నాడు. జంబుకేశ్వరంగారు వస్తున్నారనీ, ప్రశాంతంగా ఉండమనీ, శ్రీ మార్జాల రావుగారు (ఉపనాయకుడు) మైకులో హెచ్చరిస్తున్నాడు. వేదికకు దగ్గరలో ఉండాలని ముందుకు తోసుకు వస్తున్న జనంతో సభాస్థలి అంతా గందరగోళంగా ఉంది.

హఠాత్తుగా లైట్లన్నీ ఆరిపోయాయి. గందర గోళం మరింత ఎక్కువైంది. ఈలలు, కేకలు, చప్పట్లు దిక్కులుమారుమ్రోగాయి. "మీటింగు అల్లరి చేయటానికి హింసావాదుల చర్య" అని ఎవరో పెద్దగా అరిచారు.

లైట్లు వెలిగేసరికి శ్రీ జంబుకేశ్వరంగారు రత్నఖచితసింహాసనంపై ఆసీనులై ఉన్నారు.

ముఖంలో మందహాసం చిందులాడుతోంది. (సరిపడనివాళ్ళు జిడ్డు ముఖమన్నారు). నెత్తిపై కుళ్ళాయి, బుష్ కోటు, ధోవతి, కాళ్ళకు కాబూలీ చెప్పులు ధరించారు.

జంబుకేశ్వరంగారిని చూడగానే ప్రేక్షకులు ఆనందాతిశయంతో యీలలు వేస్తూ, దీర్ఘ హర్షధ్వానాలు చేశారు. పున్నమి చంద్రుణ్ణి చూచి సాగరం ఉప్పొంగినట్లు జనం పొర్లిపోయింది. దినకరుని చూచి వికసించిన పద్మాల్లా ప్రజల హృదయాలు వికసించాయి. ఎంతో కష్టంమీదగాని ప్రజల్ని అదుపులో పెట్టడం సాధ్యం కాలేదు.

శ్రీ కనేశ్వరరావుగారు సభికులకు, ముఖ్య అతిథి శ్రీ జంబుకేశ్వరంగారికీ, స్వాగతం చెప్పి అంతా ప్రశాంతంగా ఉండాలనీ, జంబుకేశ్వరంగారి అమూల్య సందేశాన్ని వినాలనీ, వినయపూర్వకంగా ఆజ్ఞాపించారు. ముఖ్యఅతిథిని కల్యకేకలాల దండలతో ముంచెత్తారు.

కరతాళధ్వనుల మధ్య శ్రీ జంబుకేశ్వరంగారు లేచి నిలబడి, ఒక చేత్తో మైకును పట్టుకొని (ఎందుకో సరిగా నిలబడలేక పోతున్నారు) ఈ విధంగా ప్రసంగించారు:

"సోదరీ సోదరులారా!

(మీటింగులో మందుకు కూడా స్త్రీలెవరూ కన్పడలేదు.

ఈ నాడు నాదర్శన భాగ్యం మీకు లభించియుండెడిది కాదు ఆ వెంకటేశ్వరుని కృపవలన గండంగడచియిక్కడకు చేరుకోగల్గాను. దారిలో మిత్రులు కొంతమంది కారు ఆపి గొప్పగా సన్మానం చేశారు. చల్లని, తెల్లని పానీయాలిచ్చారు. నాకైతే అంత యిబ్బంది కలుగలేదుగాని, మా డ్రైవరుకు కొత్తకావటంవలన ఒళ్లు తిప్పింది. కారు రోడ్డుక్రిందకు తోలాడు.

ఎలాగైతేనేం యిక్కడకు చేరుకోగల్గాం. మీకు దర్శన భాగ్యం కల్గించినందుకు నన్ను నేను అభినందించుకుంటున్నాను.

నేను మీకు దర్శనమిచ్చే ముందు లైట్లన్నీ ఆరిపోయాయి. నేనువచ్చిన తరువాత మళ్ళీ వెలిగాయి. ఇందులోని గీతారహస్యం మీకు అర్థమై ఉండదు. ఎందుకంటే మీ కన్నీ ఒట్టి మట్టిబుర్రలు. మీ తలకాయలు ఎప్పుడో తాకట్టు పెట్టే కారు.

మనం ఇన్ని సంవత్సరాలు పరదాస్య తిమిరంలో పడిఉన్నాం. యిప్పుడు పరాయివాళ్ళను పారదోలి మనం అంటే - మేము పెత్తనం సంపాదించుకొన్నాం. అంటే చీకట్లోనుంచి వెలుగులోకి వచ్చామన్న మాట! ఇంత గొప్ప ఐడియాను కనిపెట్టినందుకు మీ నాయకులను అభినందిస్తున్నాను.

మీరంతా ఆంధ్ర రాష్ట్రం పౌరులు వినయ విధేయతలు కలవాళ్ళు.

తిన్నా, తినకపోయినా, కడిసినా, ఎండినా, కొంచి నాడిచ్చినా కిక్కురుమనకుండా ప్రశాంతంగాజీవిస్తున్నారు.

(మిగతా రవ పేజీలో)

ఉదయరాగం

చిత్రం: — వీరిశెట్టి అచ్యుతరావు

కొండగుర్తులు

రోదసీ పరిశోధనలకు అగ్రరాజ్యాలు అనవసరమైన ప్రాముఖ్యమూ, ప్రచారమూ ఇస్తున్నాయనీ, ఇది తమ పలుకుబడినీ ప్రతిష్ఠనూ పెంచుకోవటానికేననీ సర్ జాన్ కాక్రాఫ్ట్ అనే బ్రిటిషు శాస్త్రవేత్త ఆక్షేపిస్తున్నాడు. నిరాయుధీకరణా, బడుగు దేశాల అభివృద్ధీ, జనసంఖ్యలను అదుపులో ఉంచటమూ మొదలైన సమస్యలను గురించి చేయవలసింది ఎంతైనా ఉన్నదని ఆయన వాదం.

మానవ మారణంకోసం అణ్వస్త్రాలు ఉత్పత్తిచెయ్యటంలో ఎలా ధనం దుర్వినియోగమవుతున్నదీ కూడా సర్ జాన్ చెప్పారు. అందుచేత రోదసీ పరిశోధనలను గురించి ఆయనచేసిన అధిక్షేపణ సదుద్దేశ పూర్వకమైనదే అనాలి. అయినప్పటికీ ఈ అధిక్షేపణ అసందర్భంగా ఉన్నదేమోనని నాకుతోస్తున్నది.

ఈనాటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి శాస్త్రజ్ఞాన దుర్వినియోగం కాదు. రాజకీయాలు, అభ్యుదయకర, నిరోధక శక్తుల మధ్యసాగే సంఘర్షణ. శాస్త్రజ్ఞాన దుర్వినియోగానికి కూడా ఇదే మూలకారణం. ప్రపంచ రాజ్యాలు మానవ మారణానికి చేస్తున్న వ్యయంతో ప్రపంచంలో అన్ని దేశాలనూ ఆర్థికంగా పైకి తీసుకుపోవచ్చు! భూమిమీద దారిద్ర్యమూ, నిరుద్యోగమూ, అంటు వ్యాధులూ, నిరక్షరతా లేకుండా చెయ్యవచ్చు. కాని ఆ పని ఎందుకు జరగటం లేదో మన అందరికీ తెలుసు రాజకీయ కారణాలవల్ల అమెరికా బ్రిటనులవంటి అగ్రరాజ్యాలే మారణ కృషి కోసం తమ ప్రజలకు దారిద్ర్యమూ, నిరుద్యోగమూ, యుద్ధ ప్రమాదమూ తెచ్చిపెట్టుకుంటున్నాయి.

శాస్త్రజ్ఞానం దుర్వినియోగమవుతున్నది అంతరిక్షనౌకల ప్రయోగంలోనా? అణువు బాంబులు ఉత్పత్తిలోనా? నిరాయుధీకరణా, బడుగు దేశాల అభివృద్ధి వగైరా వగైరా అంతర్జాతీయ కార్యకలాపాలకు అంతర్జా

ఇంజనీర్లూ వగైరా సృష్టించుకునే ఆలోచన కూడా లేదులాగున్నది. అమెరికాలో కనీసం 50 లక్షలమంది నిరుద్యోగులున్నారు. తీయకుండా అధిక సంఖ్యలో నిరుద్యోగు లుండటం బడుగు దేశపులక్షణం. అత్యంత ధన సంపన్నమైన అమెరికా ఈ బడుగు తనాన్ని పరిష్కరించుకోలేనప్పుడు మానవకళ్యాణానికి ఏం కృషి చేస్తుంది?

రష్యామాట ఏమోగాని, అమెరికా మటుకు 'ప్రతిష్ఠ' కోసం రోదసీ పరిశోధనలు సాగించడంలేదు. అణ్వస్త్రాలను అమెరికా ఎందుకు పేర్చిపెట్టుతున్నదో, అందుకే రోదసీ పరిశోధనలు కూడా చేస్తున్నది - యుద్ధావసరాల నిమిత్తం. ఈ సంగతి అమెరికా దాచటంలేదు. కాకపోయినా రష్యాకు చాలా వెనకబడిఉన్నట్టు ప్రతి సారీ రుజువు చేసుకోవటంలో అమెరికాకు వచ్చేప్రతిష్ఠఏమిటో ఊహించటంకష్టం.

ఒకవిధంగా రష్యాచేసే అంతరిక్ష

కొడవటిగంటి కుటుంబరావు

యం గాఉన్నది అంతరిక్ష పరిశోధనలా? అణువుబాంబు రాజకీయాలా?

ఇతర రంగాలలో పనిచేసే మానవకళ్యాణానికి తోడ్పడదగిన శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ రోదసీ పరిశోధనలకు కేటాయించబడుతున్నారంటాడు సర్ జాన్. శాస్త్రజ్ఞులకూ, ఇంజనీర్లకూ చెయ్యి విడిగా లేనే మానవకళ్యాణం స్తంభించి పోయినట్టు!

ఈ సమస్యను ఇంకా దగ్గిరిగా పరిశీలిస్తే సర్ జాన్ ఆక్షేపణ రష్యా, అమెరికాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టమవుతుంది. రష్యా తనకు కావలసిన ఇంజనీర్లనూ, శాస్త్రవేత్తలనూ ప్రణాళికా బద్ధంగా సృష్టించుకోంటున్నది అమెరికాలోనే ఇంజనీర్లు తగినంతమందిలేరు. అక్కడే శాస్త్రవేత్తగాని, ఇంజనీరుగాని తయారు కావాలంటే (మనదేశంలో లాగే) చాలా డబ్బుండాలి. అమెరికాలోని ధనిక వర్గానికి ప్రపంచాన్నంతా దిగమింగాలన్నంత ఆశ ఉన్నప్పటికీ, అందుకు అవసరమైన

ప్రయోగాలుకూడా యుద్ధానికి సంబంధించి ఉన్నాయనుకోవచ్చు. ఈ శీర్షికలో లోగడ ఒకసారి నేను చెప్పినట్టు, ఒక అంతరిక్ష నౌక వెనకాలే - మూడు మైళ్లు ఎడంగా - ఇంకొక అంతరిక్ష నౌకను పంపిన దేశంతో రాకెట్ యుద్ధం తెచ్చిపెట్టుకోవటానికి బుద్ధిగల ఏ దేశమైనా జంకి తీరాలి.

(విమానాలలోంచి బాంబులు పడవేసినట్లుగా అంతరిక్ష నౌకలనుంచి బాంబులురాల్చటంఅసంభవమనిచాలామందికి తెలిసినట్లు కనబడదు. అంతరిక్ష నౌకనుంచి ఒక బాంబును బయటికి తోసినా అది కూడా నౌకతోబాటే అంతరిక్షంలో తిరుగుతూ ఉంటుంది గాని భూమి కేసి రాదు. అయితే రాకెట్ సహాయంతో బాంబులను భూమిపైకి పంపవచ్చు. కాని అది అనవసరం. గంటకు 18 వేల మైళ్ళ వేగంతో తిరిగే అంతరిక్ష నౌకనుంచి రాకెట్ సహాయంతో శత్రు

(మిగతా రవ పేజీలో)

ఏజెంట్లు కావలెను
ఆకర్షణీయమైన డిజైనులలో మాకే ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచి కమీషను. వివరాలకు వ్రాయండి.
Ajanta Art Calendar Mfg.,
P B 255, Madras-1.



హెచ్చరిక
కిర్లోస్కర్ యింజన్లు సమర్థవంతముగా పనిచేస్తాయి దాని విడి భాగములు నరసమైన ధరలకు దొరుకుతాయి ఈ ఇంజన్లు కొన్న వారికి మంచి మిత్రులు. ఓవరు హాలింగులకు సౌకర్యా లున్నాయి.
కిర్లోస్కర్ యింజన్లు ఇలా ప్రజలకు అభిమానపాత్రం అవడంవల్ల దురాశగల వ్యాపారస్థులు, స్థానికంగా నకిలీ విడిభాగములు తయారు చేయించి యింజన్లు బిగించి అసలు కిర్లోస్కర్ ఇంజన్లుగా చలామణీచేసి అమ్ముచున్నారు.
ఈలాంటి నకిలీ ఇంజన్లు కొని డబ్బుపోగొట్టుకొని యిబ్బందులుపాలు కాకుండా ఉండేందుకుగాను డీలర్లద్వారానే అసలు కిర్లోస్కర్ యింజన్లు కొనండి.
ఇంజన్లు, విడిభాగాలు స్టాకులో తయారుగా ఉన్నాయి.
తెలంగాణాకు డిస్ట్రిబ్యూటర్లు:
గుంటి అండ్ కంపెనీ,
(ప్రైవేట్ లిమిటెడ్) సికింద్రాబాదు.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన దేవి పిల్సు వాడండి



MANUFACTURERS: SEENU & CO., MADRAS 21.
SELLING AGENTS: DEVI AGENCIES, MADRAS-21.
స్టాకిస్టులు: మెస్సర్సు దాదా & కో, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, (మహబూబ్‌గంజ్) హైదరాబాదు - 1.

అక్షరతూణీరం

కుల - పర్వతాల

నిక్కులూ ట్రిక్కులూ

ఏ కులమని ఎవను వివరమడిగితే
ఏమని చెప్పదు లోకులకు
లోకులకూ పలుగాకులకూ...

దూదేకుల కులమని చెప్పలేకపోయాడా సిద్దయ్య? కులం గీటురాయిగా మనిషి, మంచి చెడ్డలను కొలిస్తే పరాయులవంటివాళ్ళు ఏమని పోతారోనని భయపడివుంటాడు.

కర్మనుబట్టిమాత్రమే గాక, గుణాన్ని బట్టికూడా వర్ణ విభాగం చేసినట్లు, ముద్దాయిగా శ్రీకృష్ణుడే వాఙ్మూల మిచ్చాడు. పని పంపకంతో సంకుచితంగా మొదలై, స్థితిగతుల్ని నిర్ణయించి దబ్బనాలుగా తయారై, కులాలు సంఘాన్ని అష్టావక్రంగా చెక్కాయి. ఆ తర్వాత కులాలకు కేటాయించిన గుణవిశేషాలు సంఘాన్ని నిలువునా చీల్చివేశాయి. మనస్సులు మూసుకొన్న మనుషులు, ద్వారాలు బంధించుకొన్న ఉపసంఘాలు, వర్ణవ్యవస్థ హిందూ సంఘానికి దురవస్థగా పరిణమించింది. అగ్రవర్ణాలలో అసమర్థతనీ, అధమ వర్ణాలలో ప్రతిభా సంపత్తినీ ఇది గుర్తించజాలకపోయింది. లోపల లుకలుకలాడిపోయింది కనుకనే వెలుపలినుండి వచ్చే దాడులను ఎదుర్కోలేకపోయింది.

కుల పర్వతాలను శాశ్వతంగా కొట్టివెయ్యగలవేమోగాని భారత భూతలంమండి పెట్టి వేయగలమా? సింహాసనం వేసుకొన్నాయి. శతాబ్దాలను ఎదిరించి నిలిచాయి. రాజ్య విప్లవాలను మీరి జీవించాయి. పాపీ చిరాయుః. సంఘానికి చెందిన ఏ ర్యాట్లుగా మొదలైనా, ఏ కులమే శైసెట్లు, మతాన్ని కాటందుకొన్నాయి. సంస్కృతిని తొలిచి తిన్నాయి.

శ్రీ రమణారెడ్డి

సాంఘిక జీవనంలో ఉండవలసిన సామరస్యాన్ని గావు కోశాయి. "జలనిధు లింకుగాక కుల శైలములెల్లను క్రుంగుగాక..." ఏది ఏమైనా సరే, కులం బలం సన్నగిల్లదేమో.

ధనస్వామ్య వ్యవస్థ ఫలితంగా, సంఘం అస్తవ్యస్తం కాక తప్పదు. కిందిది పైకీ, మీదిది కిందికీ మార్పు చెందింది, ధనమే మనిషి హోదా లెక్కల పడికట్టుగా, జన్మ కర్మాదికాలన్నీ అల్పాంశాలుగా రూపొందాలి. కలికాలం గదా మరి, బహుళంగా వర్ణసాంకర్యం జరగాలి. జాతీయ భావ ఝంఝామారుత తీవ్రతకు అడ్డుగోడలన్నీ నడ్డి విరిగి కుప్పకూలాలి. గ్రామీణోద్యమాలు బలీయమౌతున్న కాలాన పీడితులు - పీడకులనే ఇరువర్గాలు మాత్రమే కనుదగలాలి. విప్లవ విస్తరించింది. దూరదాని ఇరుకు సందులన్నీ దూరింది సంస్కృతి. మురుగు పాశాన పడింది నగర జీవనం. బాహ్యజీవితంలో నాగరకత తెలుగు మీరింది. పదిమంది కలిసి మెసలే హోటళ్ళు, థియేటర్లు, ఆఫీసులు, పని సాలలు వగైరా వగైరా ఎన్నో స్థిరపడ్డాయి. అయితే, స్వతంత్రించాయా మన మనస్సులు పూర్తిగా, కులంగాడి ఛల్లాకప్పట్టు నుంచి? విరిగిందా కులం చిలుం?

మోటుగా వ్యవహరించేందుకు దమ్ములు చాలడంలేదు దానికిప్పుడు. పబ్లిగ్గా ముఖం చూపలేకున్నది. అయితే ఈ వ్యాకులపాటునుమాచి, కులంగాడు మరణించాడని భ్రమిస్తే గొప్ప పొరబాటు చేసిన వాళ్ళం అవుతాము. స్థూలాన్ని వదిలి, సూక్ష్మాన్ని ఆశ్రయించ గలుగుతున్నది, పరకాయ ప్రవేశం చెయ్యగలుగుతున్నది; కామరూపిణి కాగలుగుతున్నది ఈ అసురి పూర్వం మహామ్మెన్నోగో, అద్భాగి వృకాసుర రాజయాన్ని ఆశ్రయిస్తున్నది. విద్యా ఉద్యోగ అవకాశాలలో దానికి స్థానచ్యుతి పూర్తిగా అక్షరాలా జరిగేకోశ ఇప్పుడప్పుడే వచ్చేట్లులేదు. ఓట్ల జాతరలో ప్రజల స్వరూపం నిర్ణయాధికారాన్ని మేకగాడేసి బలి గోరు కొంటున్నది. సీట్ల గద్దెలలో సీసా నుండి వెలికి వచ్చి రహస్యాలోచనా మందిరాలను తన దర్పంపైకేనితో నింపగలుగుతున్నది. ఉచిత విద్యావేతనాలకూ, అధిక ఉద్యోగావకాశాలకూ, కేటాయింపులకూ మినహాయింపులకూ, నామకరణోత్సవం తన చేతిమీదే చేస్తున్నది. దేశ సలావకాశంలో ఎన్నో గూళ్ళు కట్టుకొని, ఎక్కడి కక్కడ అభ్యంతరాలు సృష్టించి, ఒకే రాష్ట్రాన్ని అనేక పరాక్ మండలాధిక్య మండలాలుగా విభజించగలుగుతున్నది. దీని తస్సాదియ్యా, పట్టి పల్లారుద్దామంటే, చేతికందదియ్యా దీని జుట్టు. పాదరసంలాజారి పోతుంది. గాలిలో కలిసి పోతుంది. మనస్సులను పట్టింది-ఇది "గాలి" కంచె చేను మేసిందనే వాళ్ళు కొందరున్నారు. రాజయ్యలూ విద్యాధికులూ స్వప్రయోజనాలకై ఈ భూతాన్ని తృప్తి పరుస్తున్నారనే విమర్శ కొంతవరకు సత్యాన్ని గర్భీకరించుకొన్నట్టిది. కంచె చేను మేయక ముందే, చేనే కంచెను మేసిందని నా ఆరోపణ. సంఘం కుళ్ళిపోతే, ఏ అల్పసంఖ్యాక అధికారవర్గమైనా ఇంత బరితెగించి ఉండేదికాదు. సంఘరక్తకణాలతో ప్రతిఘటనశక్తి చచ్చుబారింది కనుకనే ఈ జాడ్య క్రిములు యథేచ్ఛా వర్తనం చెయ్యగలుగుతున్నాయి. ఏ సంస్కరణకైనా, అనుకూల మనో వాతావరణ మంటూ ఒకటి ఏర్పడి వుండాలి. రాళ్ళ మీద చల్లిన విత్తు రాజనాలు పండించగలదా మరి? శిష్ట వర్గమే దౌష్ట్యానికీ ధౌర్త్యానికీ దిగిందంటే కారణం సంఘం భ్రష్టం కావడమే.

చుట్టూ పరికించి చూస్తే ఎందరెందరో ఘటనాఘటన సమర్థులు కన్పడతారు - మాటల్లో! ఇంటి కట్టుబడి, బిజినెస్ పెట్టుబడి, కాలేజీలో సీటు, ఉద్యోగానికి సిఫార్సు, ఎన్నికలలో దాక్షిణ్యం, మంత్రితో బాదరాయణ సంబంధం - యిలా తమకు తెలిసిన జీవిత విజయాలన్నిటీ తారకమంత్రం-'కులం'.

ఇవేవీ నేరాలు కావని అంగీకరిస్తాను. కొన్ని విశ్వవిద్యాలయాల్లో కులాభిమానాలు కారణంగా ఉద్యోగాలు ప్రాప్తించడంకూడా వదిలేస్తున్నాను. సాంస్కృతిక యాత్రకని బయల్దేరిన ఒక విద్యార్థి బృందానికి 'మార్గ' దర్శకుడుగా వుండవలసిన ప్రొఫెసర్ సహాశయుకు, ఆహారపానీయాదులలో కొందరిని వెలిపెట్టడం గురించికూడా పట్టించుకోను. ప్రసిద్ధ దేవాలయాల గర్భగుడిలోనికి, పూజారివరమిచ్చినా దేవుడులాగ ప్రొఫెసరు అడ్డుపడి, 'కులం తక్కువ' విద్యార్థులను పోనీయకుండా ఆజ్ఞాపించినా, పోనీ అనుకొందాం. కులాల ఎక్కువ తక్కువలనుబట్టి పరీక్షలలో ఫలితాలు కృత్రిమంగా నిర్ణీతాలౌతున్నాయని ఒక అపనమ్మకం వ్యాపిస్తేకూడా పోనీకోవచ్చునా? ఇది విద్యకు ద్రోహం కాదా? సంస్కారానికి జీవసమాధి కాదా?

మంత్రిమండలివంటి బాధ్యత గలిగిన సంస్థలో కులజామాపాబట్టి సీట్లు కేటాయింపు కావాలా? కనీసం ఒకటి రెండైనా, కనీసంఒకమారైనా, ఎన్నికలలో అభ్యర్థి అభ్యర్థులనునిర్ణయించేదికులం కాగలుగుతున్నప్పుడు, ఉద్యోగాలలో కులం ఆదినవు - యోగ్యత కాగలుగుతున్నప్పుడు, ఈ దేశం బతికి బట్టకట్టే దెప్పటికి? ఈ సంఘం కడతేరే దెప్పటికి?

మునుపటిలాగా కులంఇప్పుడులేదని ఒప్పుకొంటాను. వేసిన గొంగళి వేసిన చోట నేలేదు. బాటాజోళ్ళపామేసీ తీసుకొంది. ఏకంటు బ్రాహ్మణ యువకుడైనా, కొనుగోలుదారు కులమేదైనా, 'శాల్ళ' నేరాలు జరుగుతున్నాయి. ఒక కరణంగారి ఇంట్లోంటిలో 'కడ' జాతి అధికారి రాచకీవిముందు మాలిగే నియోగం నిక్కుగురించి ఆలోచిస్తే కాలవిపర్యయానికి నవ్వువస్తుంది. జగపిరికిగా లోకుల దృష్టిలో నిర్ణీతమైన వైశ్యకులంనుండి ఉద్ధండ పిండాలు పుట్టుకొస్తున్నారు. గాంధీజీ, పొట్టి శ్రీరాములు వైశ్యులని పిరికివాళ్లుగా భావించేవాడు మూర్ఖుల్లో మూర్ఖుడు. సంఘంలోకదలిక వచ్చింది. 'కులవృత్తులు' మారుతున్నాయి. 'ధర్మాలు' తారుమారు చెందుతున్నాయి. పాతపేర్లు పదుగురిలో చిన్నతనం కలిగిస్తున్నాయనే భావంతో బాటు, శతంలో న్యూనతకలిగించిన ప్రతిఅంశాన్నీ పరిత్యజించాలనే సంకల్పం జనకలిసిందనుకొంటాను. ఇది ఒకలాంటి ఆత్మగౌరవోద్యమం కావచ్చు. తన పత్రికలో సంపాదకీయానికి శీర్షిక వుండడంలో, ఒకానొక కులం యొక్క మాయలు పేర్వాడిసిందుకు సదరు కులస్థుల కాకిగోలతో ఆ సంపాదకుడి తలతిక్క వదిలిపోయింది అట్లయితే, తెలుగుసామెతలలో కులాలకు సంబంధించినవి మూలపడక తప్పదు. పెదగాని సెనానిస్తానా వేంకటరాయశాస్త్రి ప్రతాపరుద్రీయంలో సృష్టించిన హాస్యం ఒక కులానికి అప్రతిష్ఠాకరమని కొందరికి మనసు కష్టం కలిగించవచ్చు. ఈ నాటికీ తెలుగునాటక సాహిత్యంలో వైశ్యపాత్రతో వికటహాస్యం ముడిపడివుండటం పరమవిచారకరం.

అయితే ఈ పేర్ల మార్పిడి కార్యక్రమంలో వ్యక్తి సంస్కృతిగాణలకు తృప్తిపడే ధోరణి కొంతకనిపిస్తుంది. తెలుగులో రానిగౌరవం సంస్కృతంతో కలుగుతుందా? అసలు పేరును బట్టి గౌరవం పోతుందా? బ్రాహ్మణకులం అనుభవించిన ప్రతిష్ఠకు ప్రలోభపడే ధోరణికూడా ఒకొకప్పుడు హాస్యభాజన మౌతుంది. బ్రాహ్మణులు అనే మాటకుముందు, 'విశ్వ', 'నాయీ' వంటివి తగిలించి తృప్తిచెందవలసిన ఆగత్యం ఏముంది? వేదభూమలలో కర్మకాండలలో బ్రాహ్మణులకు సకలు కొన్ని విలువవుతున్నాయి. పట్టికా శ్రీ అయితేరాగలగౌరవంకంటె సచ్ఛాస్త్రి అయితే అదనం వస్తుందా?

సంఘంలోని కులసంఘాలో ప్రైవేటీకరంగానూ వ్యత్తిపరంగానూ సమాన స్థాయిని సాధించగల యుగం ఇది. శరీర శ్రమకు గౌరవం రాగల కాలం, బుద్ధిశ్రమకూ దీనికీగల అంతరం మాపుమాయగల కాలం, సోషలిస్టు యుగంలోనే సాధ్యమౌతుంది. ఈ లోపల స్థూలంగానైనా సాంఘిక సమానత ఏర్పడే అవకాశాలు ఎక్కువౌతున్నాయి చిట్టిబొట్టివైన ఈమార్పుల కన్నిటికీ శిఖరాయమానమైనది, కులాల మధ్యపరస్పరవివాహావకాశం! 'ఇంటర్ మేరేజియబిలిటీ' అని బెర్నార్డ్ షా దీనిని వర్ణించాడు. అది సాధ్యమైతే కాగాని, భావైక్యత ప్రాప్తంకాదు. రాష్ట్రాల మధ్య భావ సమైక్యతం వచ్చేదాకాని సమస్యలు తీరిపోవు. ఆ వైషమ్యాల కంటే కుల వైషమ్యాలు మరీ గడ్డువి; దురితుకే రక్షణ!

స్వీకారం

ప్లేటో ఆదర్శరాజ్యం
అనువాదం: జి. వి. కృష్ణారావు
పుటలు 474: వెల రు 10 లు
ప్రచురణ: సాహిత్యఅకాడెమీ, న్యూఢిల్లీ.

సేల్సుటాక్సు పత్రిక
(మాసపత్రిక)
ఎడిటర్: ఎం. ఉదయభాస్కరరావు
32 పేజీలు; విడిప్రతి 60 న.పై.
సాలుచందా రు. 5-50
అడ్రెస్: బ్రాడీపేట, గుంటూరు-2

చైతన్య యుగం
పక్షపత్రిక
సంపాదకుడు: యం. వి. నర్సింహారెడ్డి
వెల 25 న.పై - ఫుల్ స్కేపు 16 పేజీలు
అడ్రెస్: అశోక్ నగర్ వీధి, కరీంనగరం.

ప్రాణభిక్ష
సాంఘిక నాటిక
రచన: పిడపర్తి
పేజీలు 44 వెల 70 న. పై.
దొరకుచోటు: పిడపర్తి ఎస్టే, పిడపర్రు (పోస్టు) గుంటూరుజిల్లా.

వీరపల్నాడు
(చారిత్రాత్మక నాటకం)
రచయిత: పి. వి. భద్రం
పుటలు 132 వెల రు. 2 లు
దొరకుచోటు: పి. వి. వి. కృష్ణాజీ
రేలంగి (పోస్టు) ప.గో. జిల్లా

సినీగైడు
సంచాలకుడు: కల్లూరి కామయ్య,
పుటలు 80 వెల: రూపాయి.
దొరకుచోటు: వనజాక్షి, పల్లికె మన్సు, టంకురోడ్డు, తెల్లాపు.

గ్రంథ సమీక్ష

కాల ప్రవాహం

(నవల)
రచన: తుర్లపాటి కృష్ణమూర్తి
ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ.
వెల రు. 2-50

గ్రామాలలోని పరిస్థితులలో మార్పులు తేవాలని, అక్కడి మూఢత్వాన్ని వెనుకబాటుతనాన్ని తొలగించి వాటినిఅభివృద్ధి పథంలో నడిపించాలని, రాజాఅనే ఈ నవలలోని ప్రధాన పాత్ర ఉన్నతోద్దేశాలతో ఒక గ్రామానికి విలేజి లెవెల్ వర్కరుగా ఉద్యోగం సంపాదించి వెళతాడు. కాని గ్రామంలో, అడుగులోనే హంస పాదన్నట్లు, అతని నివాస స్థానమాన్ని గురించిన సమస్య చిక్కులలో ఎదురవుతుంది. ప్రభుత్వ ఉద్యోగిగా గ్రామంలో ప్రవేశించి అతనికి సహాయం చేయవలసిన బాధ్యత గల మునసబు, కరణాలు సహాయం చేయకపోగా, తమ తిరస్కారభావాన్ని, అతి తెలివి బయటపెట్టుకుంటారు.

అంతకుపూర్వం ఆ వూరికి మునసబుగా వున్న వ్యక్తి సుందరంగారు పంచాయతీ రాజ్య అవతరణతో, పంచాయతీ అధ్యక్షులుగా రూపొందిరంపొంది, గ్రామ పరిపాలనలోని తమ అధికారాన్ని, దర్జాని చెలాయించుకుంటూ వుంటాడు అతని అనుయాయులకు ప్రెసిడెంటుగారు నంది అంటే నంది, కాదు పంది అంటే పందే!

గ్రామంలో పెత్తనం చేసే వారిలో ఎన్నిరకాల దుర్మార్గాలు, దౌర్బల్యాలు గూడుకట్టుకొని వున్నా, మంచికోసమని, నిజాయితీ కోసమని, అభివృద్ధి కోసమని తపించే వాళ్ళు గూడా ఆ గ్రామంలో వున్నారు.

బీదవాడయిన రాములయ్య, అతని కూతురు ముంగి, అతని అల్లుడు-అదొక బహువాస్తవికంగా చిత్రితమయిన కుటుంబం! తమ హృదయంలోని మంచిని ఎదుటి వారికిచ్చి, వారి హృదయంలో పాలు పంచుకుందామనే తత్వం వారిది.

ఆవూరి పంతులుగారు రాజుకు సన్నిహితుడు. అతనికి గ్రామంలోని పరిస్థితులు బాగా తెలుసు. అవి మార్చాలనే తహతహ గూడా అతనికున్నది. కాని ఆ ప్రయత్నంలో ఎదురయ్యే కష్ట నష్టాలను ధిక్కరించ గల శక్తి సామర్థ్యాలు చాలక తన ఆవేదనను తనలోనే భరించుకుంటూ కాని కాలం గడుపుతూ వుంటాడు. అతనికి రాజులో కనపడ్డ ఆత్మవిశ్వాసం, కార్యదీక్ష బాగా నచ్చాయి. తన శక్తిమేరకు రాజుకు తోడ్పడుతూ, అతని కృషియందు పూర్తి సానుభూతి కలిగి, తన అనుభవాన్ని అతనికి రక్షగా ఉపయోగించాలని ప్రయత్నించుతూ వుంటాడు.

రాజు గ్రామంలోని దుర్మార్గ శక్తుల చేతులలో హత్య చేయబడతాడు అంతమాత్రంచేత రాజు గబటిన కార్యం సమసిపోదు. రాజు కార్యక్రమానికి సర్వత్రా అండదండలు చేకూరడం, ప్రతీప శక్తులకు నాయకుడుగా వుంటూవచ్చిన మునసబు సుందరంగారి కుమారుడు సయితం తండ్రి చేస్తున్న దుర్మార్గాలకు ఎదురయ్యే పరిస్థితులేర్పడి, తమ తనం నిజమని తెలిసి తరువాతనే, కక్షతో, చేతగాని తనంతో, ఈ హత్యకు వారు ఒడిగట్టారు.

రాజు గాంధీగారి అహింసా సిద్ధాంతంలో నమ్మకమున్న వాడు.

తింటానికి, వుంటానికి లోటు లేని వాడయినా; జీతంకోసం కాకుండా, సమాజంలో కొంత అభివృద్ధి కరమైన కృషి సాగించాలనే ఉన్న తాదర్శంతో అతను గ్రామానికి వచ్చి ఉంటాడు. అటువంటివారిని ఆకర్షించే విధంగా, జీలాసరివుత్తులు, ఎందరోయిక నమితులు వున్నా యా అంటే అది వేరే విషయం. బంధుప్రీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం, అవినీతి, కాంగ్రెసు ప్రభుత్వపు అన్ని రంగాలకంటే వీటిలోనే మరీ కొట్టవచ్చినట్లు కనపడుతున్నాయని అనవచ్చు. అయినా రాజు విలేజీ లెవెల్ వర్కరుగా వుద్యోగం సంపాదించి మంచి కృషి సాగించుతాడు.

అహింసావాదిఅయిన రాజుకు ఎదురయినది; దౌర్జన్యం,ఖూనీ కొండమీద నుంచి దూకేటప్పుడు నదిని మెల్లగా ప్రవహించమని చెప్పడం ఎంత అసహజమో, సమాజంలో విప్లవాత్మకంగా వస్తున్న మార్పులన్నీ అహింస ప్రధానంగా రావాలనడం అంతే అసహజంగా వుంటుంది. కాని రాజు ప్రజలవంటి పెట్టుకొని, వారి సమస్యలలో సతమతమయ్యేవాడు. సమస్యలమైన ఉద్రేకాలు, ఆవేశాలు పెరిగిపోయే అవకాశాలెలాగున్నాయో అతను సానుభూతితో అర్థం చేసుకొనగలడు. అవినీతితో రాజీపడడం నేరమని అతనికి తెలుసు. కాబట్టే అతని అహింసాతత్వం ప్రజల ఉద్యమాలకు వెన్నుపోటు పొడిచే ద్రోహతత్వానికి మాత్రం కాకుండా, ఏ సహాదయమైతే కలవారి ఇంట బద్ధ లేని వారి బాధలలో భాగం పంచుకొనేలా చేస్తుందో అసహ్యాసియానికిసాక్ష్యంగా మాత్రం వుంటూ వచ్చింది.

ఈ దృక్పథంనుంచి చూసినప్పుడు రాజు పాత్ర చిత్రీకరణలో రచయిత మంచి మెళుకువ దిద్దాడని చెప్పుకోవాలి.

రాజు, పంతులుగారి బిడ్డ కమల ఒకరిని గురించి ఒకరు, ఒకరు సాన్నిధ్యంలో ఒకరుగా వున్నప్పుడు రచయిత కథను చాలదక్షంగా నడుపుతుంటూ వచ్చారు. రాజు చెల్లెలు కథ రాజుయందు పాఠకులున్న సదభిప్రాయాన్ని పెంపొందించుతుంది.

మన సమాజంలోని పరిస్థితులను, ముఖ్యంగా గ్రామాలలోని పరిస్థితులను మన కండ్లయెదుట పెట్టి, మనం ఏయే శక్తులకు వ్యతిరేకంగా పోరాడవలసి వుంటుందో, అందులోగల కష్టసుఖాలేమిటో ఈ నవల తెలియ చేస్తుంది.

కొన్ని చిన్న చిన్న వాస్తవాలకు నిజమయిన రూపకల్పన చేయడంలో రచయిత కొంతవరకు అశ్రద్ధకనపరచారని చెప్పాలి ఒక రచన వాస్తవాన్ని మనకు ఎంత దగ్గరగా తీసుకొనివస్తే అంత ప్రీతి పాత్రమవుతుందని అందరచయితలు గుర్తించుకోవడం బాగుంటుంది.

శ్రీ జంబుకేశ్వరం గారి ప్రసంగం

(3వ పేజీ తరువాయి)

అలా జీవించేటట్లుచేసిన మన రాజ్యాధిపతులను అభినందించి తీరాలి.

నా సందేశాన్ని వినటానికి యిప్పటకు వచ్చారని నాకు తెలుసు.

మీరంతా పామరులు - ఫూల్సు మిమ్మల్ని ఎక్కువకాలు చేయవలసిన బాధ్యత లోకరక్షకుడు మన నాయకుల మీద ఉంచాడు వారు నాబోటి నిస్వార్థపరులకు ఆ పని అప్పగించారు. ధన్యుణ్ణి! (వినుడు, వినుడు అని సభలోనుండి కేకలు).

పామరులైన మీకు, అంటే - పల్లెటూరి సరుకన్నమాట - రాజ్య భారం ఎంతకష్టమైందో తెలియదు. బుకరులో కమ్మరి పురుగులాగా మీ గోడవమీరే. ఇతరవిషయాలు తెలియవు. న్యాయంగా తెలియాలిసిన పనిలేదు. ఆ బాధ్యతను మన రాష్ట్రాధిపతులు తమ భుజస్కంధాలపై వేసుకొని, ఈ బండిని మీ చేత యీడ్పిస్తున్నారు. అందుకు మీరు వారికి థాంక్సు చెప్పాలి.

మీ బుర్రలను యిదివరకే తొక్కిపెట్టారని చెప్పానుగా!! మీకు రక్షకులుగా మన శకేశ్వరరావులాంటి పేరు గాంచిన నిస్వార్థ పరులను మన నాయకులు నియమించారు.

(సభలో గుసగుసలు, పకపకలు)

అవును మీరు ,ఎందుకు నవ్వుతున్నారో నాకు తెలుసు. నాలుగు కరాలు ఉన్న శకేశ్వరరావు యీనాడు నలభై ఎకరాలు సంపాదించుకొన్నాడేనా! అవును! అదే మనరాజ్యంలో ఉన్న గొప్ప. ప్రతివాడికీ సంపాదించుకోటానికి అవకాశం ఇచ్చాం. తెలివి తేటలు ఒకరి సొత్తు కాదు.

ఎలాగైనా నాలుగు డబ్బులు సంపాదించినవాడు గొప్పవాడు. మన పురాణాలుకూడా చెప్పిందీయిదే. "డబ్బు లేనివాడు డుబ్బుకు కొరగాడు.

అంతెందుకు శకేశ్వరరావుగారు ఎంత నిస్వార్థపరుడు, ఎంత దేశభక్తుడు కాకపోతే గ్రామంలో ఆ చేతగాని వాళ్ళు, డబ్బులేనివాళ్ళు, పది యకరాలు బంజరుభూమి ఆక్రమించుకొని, పది సంవత్సరాలనుంచి పది బస్తాలు పండించటం చేతగాక ఏడుస్తున్నారు. ఇట్టి చేతకాన్ల చేతిలో ఆ భూమి వుండటం దేశానికి నష్టమని భావించి మన శకేశ్వరరావుగారు తన పేర పట్టా తెచ్చుకొన్నారు. ఈనాడు ఆ బంజరులోనే రత్నాలు పండిస్తున్నారు (పక్కా చేలు ఎండిపోతుంటారా?

అసలు అది పండేదెలాగా, ఎంత నిస్వార్థ పరుడు కాకపోతే ఇంతత్యాగం చేస్తాడో చెప్పండి. అని దేశభక్తుండే.

అంతేకాదు. నలభై ఎకరాలు సంపాదించినా ఎంత నిరాడంబరుడుగా ఉంటాడు? వేషంలో మార్పు ఏమనా వచిందా? ఎంత కలుపుగోలుతనం, ఎంత వినయవిధేయతలతో గ్రామంలోకి వచ్చినప్పుడు మర్యాదలు చేయటానికి రెండు చక్కటి డాబాలు పోగింబోతులో పట్టించాడు ఆస్తులలో పాఠశాల పెట్టాలని కొంతమంది అల్లరిచేశారు. పాఠశాల ఎక్కడ పెటుకోకూడదో చెప్పండి; మన నాయకుడు పాఠశాల పెట్టటానికి ఎక్కువగాఖర్చుపెట్టనద్దు, చెట్టుక్రింద నా పెట్టండని నెత్తిన నోరు పెట్టుకొని గోల చేస్తున్నాడు. అందువల్ల గిట్టని వాళ్ళ మాటలు మీరు ఎందుకు నమ్మాలి.

ఇంకొక విషయం చెబుతానువినండి. ఆ రెండు డాబాలు కట్టటం వలన గ్రామానికి ఎంత అందం వచ్చింది. పరాయివాళ్లు ఎవరైనా వస్తే, మన గ్రామాలు ఎంత అభివృద్ధి అయ్యాయో యివి చూడంగానే అట్టే అర్థమైపోతుంది.

(సిగ్గు, సిగ్గు అని సభలో కేకలు)

(ఒక గ్లాసుడు చల్లని పవర్ సోడా పుచ్చుకొని, గొంతు సవరించుకొని శ్రీ జంబు కేశ్వరంగారు తిరిగి ఉపన్యాసం ప్రారంభించారు.)

మన దేశంలో ప్రజాస్వామ్యంలేదని కొందరు దుండగులు ప్రచారం చేస్తున్నారు. మన దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం మరే దేశంలోనైనాఉందేమో చెప్పండి. ప్రతివాడూ బాగుపడటానికి అవకాశమిచ్చాం. బుర్ర పోటు యిచ్చాం. ఎవరి తెలివి తేటల్ని బట్టి వారు సంపాదించుకోవచ్చు. బ్లాక్ మార్కెటుచేస్తున్న వారిని ఒక్కరినైనా ఉరితీశామా? లంచం పుచ్చుకున్నందుకు ఎవరినైనా శిక్షించామా? ఎన్నికల్లో ఎవరైనా నిలబడవచ్చు. గెలవొచ్చు. డబ్బులుపెట్టి ఓట్లు కొనుక్కోవచ్చు. ఓటర్లను లేసుకెళ్ళి దాచుకోవచ్చు. ఇంత స్వేచ్ఛఇంకెక్కడైనా ఉందా? అని అడుగుతున్నాను.

(లేదు, లేదు అని సభలో కేకలు)

సెహభాష్! అలా చెప్పండి. ఇటువంటి మన దేశంలో అంతా కల్తీ అయిపోతోందని గోలపెడుతున్నారు. పాలల్లో కల్తీ, మందులు కల్తీ, ఎరువుల కల్తీ, గోధుమపిండి కల్తీ, సిమెంటు కల్తీ, గడ్డికల్తీ, గోంగూర కల్తీ అని అరుస్తున్నారు. ఇది వట్టి కాకిగోలంటాను. వీరికి ప్రపంచజ్ఞానమే లేదంటాను. అసలు మన జీవితం చూడండి. అంతా కల్తీయే. పిలకలుతీసేసి ఇంగ్లీషోళ్ళ క్రాపింగులు పెట్టుకున్నాం. గోచీలు మానేసిలుంగీలు కడుతున్నాం. ఆడవాళ్లు తొడుక్కోవలసిన జాకెట్లు మగాళ్ళం తొడుక్కుంటున్నాం. అలాంటప్పుడు అంతా కల్తీఅంటే అర్థం ఏంటి? వ్యర్థకబుర్లు తప్ప.

(సిగ్గుసిగ్గు అని పెద్దగా అర్థ ధ్వానాలు తలలు - కేకలు).

"ఇదేమి ప్రజాస్వామ్యమునా - మీను గొడిగెడి నాకు తెలుసు. మీకు హింసావాదుల బోధలు ఒంటబట్టినై.

చెడు బుద్ధులు పుడుతున్నట్లు; సెంటాలుమానేసేతెలుస్తోంది మీకు. అవిగో ఎర్రగా ఎలా ఉన్నాయో చూడండి!ఖబడ్దార్ !!నిజయింతల రాజ్యం కావాలని కోరుకుంటున్నారా? అలాంటివారికి యీ దేశంలో స్థానం లేదని కట్టిగా, మరీ మరీ చెబుతున్నాను. నాయకులకు ఎందుకు చెప్పారా? చూడుకోండి మా తడాఖా.

("ఛుప్ రహూ!" "నోరుమూయండి") అనే నినాదాలు.

జై జై నినాదాలమధ్య సభ జయప్రదంగా ముగిసింది.

చెలిసాల

(4వ పేజీ తరువాయి)

నా మీదవుంది?—"

"ఏమిటే ఆ బాధ్యత?" అని కొంత మాట అందుకొని ప్రశ్నిస్తూ ఓంకారయ్య లోనికొచ్చాడు.

"అమ్మాయికి ఆ రాజుగారే ఆయన క్షేమ సమాచారాలు తెల్పమని చీటీ రాసి పంపారు" అంది అమాయకంగా, చంద్రమతి.

ఇంతలోనే ఎందుకు నోరుజారేనా అని వెనవెనకొరుక్కొంది.

"ప్రాశాదమా! ఏదా చీటీ?" అన్నాడు పురుముతూ. చంద్రమతిమాట్లాడలేదు. కపం కూతురువద్ద వున్నదని కూడా చెప్పలేదు.

"మాట్లాడవేమే ముంగిదయ్యామా? ఎక్కడుంది?" అన్నాడు నోరుచించుకొంటూ.

"నా దగ్గరేవుంది. చింపేశాను" అంటూ లలిత చెప్పేసింది.

"చింపుతావ్? ఎందుకు చింపవ్! నువ్వాడి తగపున పూసుకొబట్టే నీకీపని జరిగింది."

"ఫరా లేదు. మీరేం బాధపడ్డం లేదుగా."

"లేదు. కాని నా కడుపు ..."

"ఇలాంటిది పుట్టిందేమా అని బాధపడుతున్నారు అంతేగా." అంది లలిత ఓంకారయ్య మాట సాంతం పూర్తి చెయ్యకముందే అందుకొని.

"ఔను." అన్నాడు.

"మీరా బాధ ఎప్పుడూ పడతారు. న్యాయంగా వాళ్ళడిగిన కూలి రేట్లు మీరు వొప్పుకోనంతకాలం అలాగే బాధపడతారు. వాళ్ళ నిర్ణయం అమలు జరిగేవరకూ కాయకష్టాలా చేసు ప్రయత్నించవలసివుంటుంది."

"అమ్మాయ్. ఈ పంతం మానుకో. మనిద్దరి మధ్యా 'లడాయి' ఎవరన్నా వింటే నవ్విపోతారు." అన్నాడు ఓంకారయ్య.

"ఆరునూరయ్యేది, నూరు ఆరయ్యేది అనుకున్నదన్నట్టు జరగాల్సిందే. నా మీదమా పేదయ్యా, సానుభూతిగాస్త ఆ పేదవాళ్ళపట్ల చూపండి - అంది లలిత. దాంతో ఓంకారయ్య వళ్ళంతా శివమెత్తిపోయింది. కూతుర్నేమీ అనలేక లక్ష్మమ్మమీద విరుచుకుపడ్డాడు —

"లచ్చీ! ఆ వెధవ కాగితాలు మోసుకొచ్చావంటే నీవళ్ళు హూనమైపోతుంది ఉన్న మూన్నాళ్ళూ జాగ్రత్తగామసలుకో - ఆ వుద్యోగంకాస్తా వూడిపోతుంది" అంటూ దుసరుస లాడుతూ వెళిపోయాడు. చంద్రమతికూడా భర్త ననుసరించింది.

"లచ్చీ! నువ్వేం భయపడకు. భయపడితే నువ్వేంపనిచేస్తావ్! రాజు కనబడితే-కొంచెం క్షేమంగానే వున్నానని చెప్పు, మరిపోరు!" అంది. లక్ష్మమ్మ అడకత్తెర పోకలా నలిగిపోతోంది. అటు ఓంకారయ్య ఆజ్ఞ శిరసావహించాలా! యిటు చిన్నమ్మగారిమాట పాటించాలా అన్నమీమాంసలో కొట్టుమిట్టాడుతూ మెల్లిగా బయటకు నడిచింది. అంతవరకూ కూర్చునివున్న లలిత ఎందుకో లేని నవ్వుతెచ్చుకొని మెల్లిగా మంచం మీదికి వడ్డగిల్లింది

15

తగిలిన దెబ్బలన్నీ మాని గవర్నమెంటు ఆసుపత్రినుంచి బైట పడ్డారు రాందాసూ, ఏసోబులు. కోటయ్యకంత పెద్ద దెబ్బలేం తగలకపోబట్టి ఆసుపత్రితో పనిలేకపోయింది. గవర్నమెంటు డాక్టరు దగ్గర సర్టిఫికెట్టు తీసుకొని చార్జి పెడదామనుకొన్నారు కానీ కోర్టులచుట్టూ తిరగడం పెద్ద ఖరుతో కూడిన పనని రాజు మందలించడంతో ఆగిపోయారు. వాళ్లు ఆసుపత్రిలో పడుండగా రమణమ్మ చేసిన సేవ ఇంతింతగాదు అవిడ పుట్టిందే అసలు యితరులకు వుపకారం చేయడానికేమో అనుకొన్నాడు రాజు.

వాళ్ళు ఆసుపత్రిలో వున్నన్నాళ్ళు తిరగలేక కాళ్ళరిగిపోయాయి వాళ్ళ అనుయాయులకు. ఎందుకరగవు? వాళ్ళకింక పనిపాటూవుటుకేముంది? వాళ్ళను ఒక్క పనికి పిలిచిన పాపాన పోలేదు ఊళ్ళో ఎవరూ. ఊర్పులు కాస్తా పొయిగూళ్ళవాళ్ళే చేసుకుపోయారు.

"నాన్నా! మన ఊళ్ళోకి ఒక్కసుక్క నీర్రానియ్యటములేదు ఓంకారయ్య పాలేరు శెల్లోకి నీళ్లెడదామని 'బోదె' కడ్డుకట్టేయిచ్చి కోటయ్య తాత్తో 'గండె' కొట్టిత్తావుంటే- అడ్డుకొని అడ్డుకట్ట తెంచేశేరు. శేన్నెండి సి పోయింది. తొరగా కదులుండి నాన్నా" అంటూ ఆవేశ రవణమ్మకుడింది అక్కడేవున్న రాజు కోపోద్రిక్తంతో మ్మూడ్లాయలు రెక్కించాడు. రాందాసు స్టానేతయుండి చేదికి పూద్పు వేయించాడు. అది ఓంకారయ్య చేల మధ్యనున్న మాట వాస్తవమే. అంత మాత్రానే 'నీరు' రానియ్యడా? ఆ చేనుగట్టేగా ఆ కాల్వకు సరిహద్దు-పొరంతో ఒక్కదెబ్బ వేసినా నీళ్ళు పొలంలోకి పరవళ్లు తొక్కుతాయే! ఆ కాల్వఓంకారయ్య దొక్కడిదే కాదు; అక్కడున్న రైతులందరికి ఆ కాల్వపైనా, నీటిపైనా హక్కుంది. ఓ ఎకరం మాగాణుందిగనక్క రాందాసూ అక్కడున్న రైతుల్లో ఒకడిగా వేభావించాలి. జాయింటు హక్కుదారైన రాందాసు పొలంలోకి నీర్లురాకీయక పోవడంలో వుద్దేశం?

"రమణీ! నువ్వెక్కడికెందు కెళ్ళావ్? అన్నాడు రాజు

"చెప్పేనుకదూ? పూడిశినా కింత వరకూ శేనికి నీళ్లు పెట్టలేదుగందా అని కోటయ్యా ... నీరు పెడదామ ... అసలే ... చేసు ... రూ ... అ ...

పడ్డాడు. తన తెలివికాడి తేరుమంమమ్మ కూడా వచ్చిందే. రాజు అసలాడవున్న పరిస్థితి చూచాడు. పుల్లిగాడు కర్ర చేతపట్టుకొని కాలాకాస్తున్నట్లు వెడల్పాటి ఆగట్టు మీద గస్తీ తిరుగుతున్నాడు. కోటయ్యతాత హంగుండే మీద పడదామన్నంతయిగా నిల్చుని నిస్సహాయుడై కట్టతెగిపోతున్న కాల్వ నీటివేపే చూస్తున్నాడు—

"తాతా! చూస్తావేం బోదెకట్టు!" అన్నాడు హఠాత్తుగా రాజు. గస్తీ తిరుగుతున్న పుల్లిగాడు పులిక్కిపడ్డాడు. కోటయ్య వెయ్యి ఏనుగుల బలమొచ్చినట్లుగా ఎగిరి గంతేసి బోదెలోకి దిగబోయాడు—

"ఒరే కోటిగా? నీ బుర్ర రెండో క్కలవుద్ది. కట్టెట్టావుందో చూసి మరీ దిగు- అన్నాడు పుల్లిగాడు మున్నామినా ఏకమయ్యేట్లు అరుస్తూ -

"ఓనూ నే దిగుతుండా" అంటూ దిగేసరికి అమాంతం కర్రెత్తి విసిరాడు. రాజు తన వద్దనున్న కర్రతో ఆ దెబ్బను తట్టి - వూపిరాడకుండా వాడిపై సూటులు సాగించాడు వాడు తిట్టుకొంటూ పందుదొరికినప్పుడు కర్ర విసురుతూనే వున్నాడు. ఇద్దరూ అలా ఓ పది నిముషాలు ఒకరికొకరు 'దాంగ్' సూట్లు విసురుకొన్నారు.ఆఖరి కలాగైతే పుల్లిగాడిచేతిలో కర్ర ఎగిరి యాభైగజాలావల పడేట్టు కొట్టాడు రాజు. అంతలోకే రాందాసూ, ఏసోబులు పదిపదేనుమందితో అక్కడికొచ్చి, పడ్డారు పుల్లిగాణ్ణి. అలంగా పట్టి పైపంచలతో పెడరెక్కలు విరగ్గట్టి వెనకపీటిన ఒక్క తన్ను తన్నారు. వాడు బలంగాతూలి పంట బోదెలోనుంచి బోదెలోపడి తపతపా కొట్టుకొంటున్నాడు.

"రాందాసూ వాడి పని యిప్పుడు కాదు తిన్నగా వాణ్ణి మా యింటికి తీసుకురండి!" అన్నాడు రాజు. వాణ్ణి అట్టే బోదెలోనుంచి రాందాసూ ఏసోబులు నెట్టుకుంటూ పోయారు. కోటయ్య యింకా యీ కాల్వతోనే సతమతమౌతున్నాడు.

(సశేషం)

చిత్రజగత్తు

(మూడో పేజీ తరువాయి)

స్థావరాలపై బాంబులు వేసేకంటె భూమిపై నుండే ఆపని చెయ్యవచ్చు. భూమిమీద ఏ ప్రాంతంలోనైనా రాకెట్‌తో గురిగా బాంబులు వెయ్యగలమని రష్యా అన్నమాటలు ఇటీవలి జంట అంతరిక్ష నౌకలు పూర్తిగా రుజువు చేశాయి.)

సర్ జాన్ పెద్ద పొరపాటు చేసిన దెక్కడంటే, ఆయన చెప్పే మానవ కళ్యాణానికి రష్యా లేక అంతరిక్ష ప్రయోగాలు అనుకూలంగా ఉన్నాయి. రష్యా నిరాయుధీకరణ కోరుతున్నది; విశ్వశాంతికోసమూ, బడుగుదేశాల అభివృద్ధికీ కృషి చేస్తున్నది. సర్ జాన్ సహేతుకంగా ఆక్షేపించదలిస్తే కేవలం అమెరికా ను మాత్రమే విమర్శించవలసి ఉంటుంది ఏ కారణంచేత ఆ పని ఆయన చేయలేదో మనకు తెలియదు.

శాస్త్రాభివృద్ధియొక్క అగ్ర శ్రేణి ప్రజలఎదుట ఉండటం మానవ పురోగమనానికి మన స్తత్వాత్యా అవసరం. ఆధునిక యుగానికి రేడియోలూ, విమానాలూ, రాడార్, అణుశక్తీ, స్పుత్నిక్‌లూ,అంతరిక్ష నౌకలూ కొండ గుర్తులు. రాజకీయంగానూ, ఆర్థికంగానూ, గత యుద్ధంలోనూ రష్యా సాధించినవిజయాలు ప్రపంచ ప్రజలలో చాలా చైతన్యాన్ని కలిగించాయి. కోట్లాది ప్రపంచ ప్రజలలో జ్ఞానతృష్ణా, చైతన్యమూ కలగాలంటే ఇలాంటి కొండగుర్తులు ఎంతైనా అవసరం. ఆత్మృష్ణా, చైతన్యమూ ప్రజలలో కలిగిననాడు మానవ కళ్యాణానికి అవసరమైన శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ, సాంకేతిక వేత్తలూతమంతటతామే పుట్టుకొస్తారు.

ప్రాచీన గాథాలహరి

2-వ భాగము
రచన: పిలకా గణపతిశాస్త్రి
వెల: రు. 2-25
ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు.
రాష్ట్రపతిరోడ్డు: సికింద్రాబాద్.

భారతీయసాహిత్యంలో, చరిత్ర ... రసవి తేరమయిగాథలు వాటిని సంతరించి. సులభమయిన రీ ... కొనే విధంగా లకా గి ... ప్రశంస ... స్వ ...

... గా ... ఉత్త ... చక్కటి ... అందుకున్న ... సాగకులోను, పోదు.

ఏజంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు, లాభదాయకమైన కమీషను. వ్రాయండి

ELITE CALENDAR Co.,
P. B. 1927, Madras-1

నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు ఈ వ్యాధి గ్రస్తులనేకగాను 30 సంఏల పరిశోధనా ఫలితంగా లభ్యపరుచుకొనబడి, పసరు హంస క్రియలకు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారించ జేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి దూపెట్టదు

8 డా. రు 3-75, పోసేజి ప్రత్యేకం.
ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ-2.

టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా పందలపాక పంచాయితీ ఆఫీసు బిల్డింగుకట్టుటకు ది 24-9-1962 వ తేదీ సోమవారము సాయంకాలము 3 గంటలవరకు సీల్డు టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. టెండర్లు ఆరోజునే సాయంకాలము 4-30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. ... వివరములు ఆఫీసు పనిచేయు ... తెలుసుకొనవచు ...

... అవ రు14,000లు

... వు
... రు
... ఇతీ.